# SRI SAI BABA NATIONAL DEGREE COLLEGE

**(AUTONOMOUS)**

**Re-accredited @ 'A' Grade by NAAC**

**'College with Potential for Excellence Status' by UGC**

**ANANTHAPURAMU – 515 001 (A.P.)**

**✆ : 08554 - 244585**




# COLLEGE MAGAZINE

## 2016-2017

*The Soul that lived for the Institution*



# Late Sri Sirivaram Adinarayana Rao

**FOUNDER**

# శ్రీ సాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాల

## అనంతపురము

**స్వయం ప్రతిపత్తిని కలిగి,**
**'నాక్' ద్వారా 'ఎ' స్థాయి గుర్తింపును పొంది,**
**యు.జి.సి. వారిచే ఉత్తమ సామర్థ్యముగల కళాశాలగా**
**ధృవీకరింపబడినది.**



## కళాశాల వార్షిక సంచిక

2016 - 2017

# SRI SAI BABA NATIONAL DEGREE COLLEGE

**(AUTONOMOUS)**

**Re-accredited @ 'A' grade by NAAC**

**'College with Potential for Excellence Status' by U.G.C.**

(Under the Management of Anantapur District National Education Trust, Ananthapuramu)

**ANANTHAPURAMU – 515 001 (A.P.)**

## GOVERNING COUNCIL


**Sri P.V. RAMANA REDDY,** B.E., M.I.E.
PRESIDENT

**Sri P. RAMESH BABU,** B.Com.
VICE-PRESIDENT

**Sri P.L.N. REDDY,** B.A. BL.
CORRESPONDENT

**Sri D.V. VIJAY KUMAR,** B.Sc.,
SECRETARY

**Sri S.S. RANGAIAH,** D.Pharm.
TREASURER

**Sri G.P. RAMAIAH**
MEMBER

**Sri K.M. SAFIULLAH,** MBA.
MEMBER

**Sri M. SESHA CHALAPATHI**
MEMBER

**Sri K. RAM PRASAD,** B.Com.,
MEMBER

**Sri P.G. VITTAL,** B.Com., B.L.,
MEMBER

**Dr. P.P.V.D. NAGA TRISULA PANI**
M.A. (Skt), M.A. (Tel), Ph.D., R.B. Praveena (Hindi)
PRINCIPAL

# SRI SAI BABA NATIONAL DEGREE COLLEGE

**(AUTONOMOUS)**

**Re-accredited @ 'A' grade by NAAC**

**'College with Potential for Excellence Status' by U.G.C.**

(Under the Management of Anantapur District National Education Trust, Ananthapuramu)

**ANANTHAPURAMU – 515 001 (A.P.)**

## MAGAZINE COMMITTEE

**CHAIRPERSON**

**Dr. P.P.V.D. NAGA TRISULA PANI,**

M.A. (Skt), M.A. (Tel), Ph.D., R.B. Praveena (Hindi)

Principal

**CONVENOR**

**Dr. U. VENKATA RAMANA,** M.A., M.Phil., Ph.D., B.Ed.

Associate Professor of English & Additional Controller of Exams.

**MEMBERS**

**Dr. K. GOPAL REDDY,** M.A., M.Phil., Ph.D.

Head & Associate Professor of English

**Dr. Y. MUNIKRISHNA REDDY,** M.Sc., M.Phil., Ph.D.

Head & Associate Professor of Physics

**Dr. N. RASOOL,** M.A., T.P.T., Ph.D., N.E.T., S.E.T.

Head & Assistant Professor of Telugu

# SRI SAI BABA NATIONAL DEGREE COLLEGE

**(AUTONOMOUS)**

**Re-accredited @ 'A' grade by NAAC**

**'College with Potential for Excellence Status' by U.G.C.**

(Under the Management of Anantapur District National Education Trust, Ananthapuramu)

**ANANTHAPURAMU – 515 001 (A.P.)**

## THE COLLEGE EMBLEM

The Emblem of the College symbolizes the aspirations of the Institution. *Thamasoma Jyothirgamaya* is a line from **Brihadaranyakopanishad.** It means 'lead us from darkness to light'. It is not physical darkness but the darkness of ignorance, and light stands for knowledge. This premier Institution has been named after the great saint and savant, **Sri Shiridi Sai Baba**, the presiding deity and guiding spirit of the Institution. While the book in the emblem symbolizes knowledge, the lotus suggests the flowering and awakening of intelligence. *Vidyaya Amruthamasnute* is taken from the **Isavasyopanishad**. It means, by acquiring *Vidya* (Ultimate Knowledge), one can attain immortality.

राष्ट्रीय मूल्यांकन एवं प्रत्यायन परिषद

विश्वविद्यालय अनुदान आयोग का स्वायत्त संस्थान

**NATIONAL ASSESSMENT AND ACCREDITATION COUNCIL**

*An Autonomous Institution of the University Grants Commission*

# Certificate of Accreditation

The Executive Committee of the
National Assessment and Accreditation Council
on the recommendation of the duly appointed
Peer Team is pleased to declare the
Sri Sai Baba National Degree College (Autonomous)
Anantapur, affiliated to Sri Krishnadevaraya University, Andhra Pradesh as
Accredited
with CGPA of 3.05 on four point scale
at A grade
valid up to October 24, 2018

Date : October 25, 2013

Director

EC/65/RAR/47



**Sri P.V. RAMANA REDDY,** B.E., M.I.E.
**President**

# MESSAGE

I am extremely glad to know that our faculty members are bringing out the College Magazine for 2016-17. Various articles published in the magazine on a variety of topics reflect not only the enthusiasm but also the strength of the mental faculties of the contributors. I hope the magazine will serve as a source of inspiration for future contributors. The Magazine Committee richly deserves my appreciation and hearty congratulations.

I wish them all the best.



**Sri P.L.N. REDDY,** B.A., B.L.
**Correspondent**

# MESSAGE

The focus on skills is significant in the context of present day requirements. Working for the college magazine makes students and teachers more imaginative and informative. Indeed, writing is a scholastic exercise. I hope the magazine will be a beginning for both the contributors and the readers to emulate great writers and become great citizens of this country. On this occasion, I congratulate the convenor and the magazine committee members whole-heartedly.



**Sri D.V. VIJAYA KUMAR**, B.Sc.
**Secretary**

# MESSAGE

I am glad to know that our college is bringing out a magazine for 2016-17. It is a brilliant activity to contribute to the college magazine to be intelligible to every student. I hope the activity will improve the writing skills of the contributor. It will also fire the imagination of the readers. I sincerely congratulate the convener and the committee members on their relentless efforts to bring out the magazine in a meaningful manner.



**Dr. P.P.V.D. NAGA TRISULA PANI**
M.A. (Sanskrit), M.A. (Telugu), Ph.D., R.B. Praveena
**Principal**

# MESSAGE

Writing for College Magazine is a matter of observation, matured thinking and logical expression of one's ideas. I am extremely happy that some of our teachers and students have undertaken this intellectual activity and contributed their articles to the magazine. In this context, I congratulate the convener and the committee members on having successfully published the magazine. I strongly wish that their efforts would go a long way inspiring the future batches of teachers and students.

# THE EDITORIAL

The magazine committee feels it is a matter of happiness to congratulate all the teachers and students on their contribution to the college magazine evincing keen interest.

The magazine contains enlightening articles, short-stories and poems on the aspects like self-sacrificing nature of mother, true friendship, the agony of farmers and weavers, how to be happy, Swamy Vivekananda's view of education, women empowerment, the qualities of the teacher and the student and leadership, CBCS System, National Integration.

We hope that the magazine will not only serve as a tool of enlightenment but also strengthen the readers' language generating new ideas. The students should work on their language skills through constant practice and explore and exploit everyday communication situations to reinforce what they have learnt in the college.

We, the committee members, express our grateful thanks to the Principal, Dr. PPVD. Naga Trisula Pani for giving us an opportunity to bring out the magazine. We are also grateful to our President Sri P.V. Ramana Reddy, Correspondent Sri P.L.N. Reddy and Secretary Sri D.V. Vijay Kumar for their constant encouragement and support in our endeavour to bring out the magazine. We are also thankful to our colleagues for their cooperation. We fervently hope that the magazine will be received by one and all with inspiring enthusiasm.

**---- THE MAGAZINE COMMITTEE**

# సుభాషితము

*శ్లో॥ విద్యా నామ నరస్య రూపమధికం ప్రచ్ఛన్నగుప్తం ధనం*
*విద్యా భోగకరీ యశస్సుఖకరీ విద్యా గురూణాం గురుః ।*
*విద్యా బంధుజనో విదేశగమనే విద్యా పరా దేవతా*
*విద్యా రాజసు పూజ్యతే నహి ధనం విద్యావిహీనః పశుః ॥*

**భావము :** మానవుడికి విద్యయే రూపము. విద్యగలవాడు బాహ్యంగా అంత రూపవంతుడు కాకున్నా తనకున్న విద్యచే సుందరుడుగా ప్రకాశిస్తాడు. విద్యయే రహస్యముగా దాచిపెట్టబడిన ధనము వంటిది. విద్యయే సకల భోగభాగ్యములను, కీర్తిని, సుఖమును కలుగజేయును. ఎన్నో సందర్భాలలో విద్య గురువులకు కూడా గురువై సమస్తమును బోధించును. విదేశాలకు వెళ్ళినపుడు విద్య ఒక బంధువులా సహాయపడుతుంది. మానవులపాలిట విద్యయే పరదేవత. విద్య ఒక్కటే రాజుల చేత కూడ పూజింపబడునట్లు చేయగలదు. ధనమిట్టిది కాదు. ఇంతటి మహత్తరమైన విద్యను సాధించనివాడు పశువుతో సమానమే.

**(భర్తృహరి కవి రచించిన 'నీతిశతకము' నుండి)**

# CONTENTS


| Sl.No. క్ర.సం. | Topic విషయము | Author రచయిత | Page No. పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | అమ్మ (కవిత) | వి. నవిత | 1 |
| 2. | మాతృమూర్తి (కవిత) | బి. లక్ష్మీపతి | 1 |
| 3. | అమ్మనాకేమిచ్చిందనకు (కవిత) | వై. తేజేశ్విని | 2 |
| 3. | నేతన్న (కవిత) | టి. నవనీత | 2 |
| 5. | మనసు మార్చుకో (కవిత) | కె. పరశురాముడు | 3 |
| 6. | భవిత (కవిత) | కె. పవన్‌కుమార్ | 3 |
| 7. | మంచి జీవితానికి మంచి మిత్రుడు (కవిత) | టి. అఫ్రీన్‌తాజ్ | 4 |
| 8. | ఓ ! రైతన్నా ! (కవిత) | జి. ఎర్రిస్వామి | 4 |
| 9. | తెలుసుకో...! (కవిత) | బి. ఝాన్సీరాణి | 5 |
| 10. | సుఖానికి మంత్రం | సి. నీలవేణి | 6 |
| 11. | తీరని ఋణం | ఎ. తరుణ్ ఆదిత్య | 7 |
| 12. | చదువు – సంస్కారం | కె. నిరంజన్ | 9 |
| 13. | న్యూ ఇయర్ గురించి మనకు తెలియని నిజాలు | జి. తేజేశ్వర్‌రెడ్డి | 10 |
| 14. | గురుదేవోభవ | యం. గౌతమి | 11 |
| 15. | విద్యార్థి యొక్క లక్షణాలు | జె. ప్రసన్న | 12 |
| 16. | వివేకానందుని భావనలో విద్య | డా॥ పి.పి.వి.డి. నాగత్రిశూలపాణి | 14 |
| 17. | అమ్మాయి అంటే అలుసా ? | వై. ప్రమీళ | 15 |
| 18. | భారత మిస్సైల్ | డా॥ ఎస్. రసూల్ | 18 |
| 19. | స్నేహమేరా జీవితం & స్వార్థము | డా॥ ఎన్. ఓబిరెడ్డి | 19 |
| 20. | మొల్ల రామాయణం – కవిత్వ రమణీయత | వి. ఫైరోజ | 20 |
| 21. | Be the Change | N. Sai Sri Harshitha | 22 |
| 22. | My Mother, My Hero | G. Divya Sree | 23 |
| 23. | A Village on the Plateau | M. Satish Babu | 24 |
| 24. | Failure is the Highway to Success | B. Pranathi | 25 |
| 25. | Spoken Idiom and Grammar | Dr. K. Gopal Reddy | 27 |
| 26. | "What is my Name ?" - A Quest for Women Identity | Dr. U. Venkata Ramana | 28 |
| 27. | The Role of a Teacher in Strengthening National Integration | Dr. D. Sailaja | 30 |
| 28. | Choice Based Credit System and its Advantages | Dr. K. Chandra Sekhara Reddy | 31 |
| 29. | Scientists of Modern India | P. Surya Nagi Reddy | 33 |
| 30. | Traditional and Collaborative Leaders | D. Dadapeer | 35 |
| 31. | English is a Global Language | T.S. Swathi | 37 |

# అమ్మ

– వి. నవిత
బి.ఎస్.సి. యం.ఇ.సి.ఎస్. ప్రథమ

అమితమైన ప్రేమ అమ్మ
అంతులేని అనురాగం అమ్మ
అలుపెరుగని ఓర్పు అమ్మ
అద్భుతమైన కావ్యం అమ్మ
ఆప్యాయత, అనురాగం పంచేది అమ్మ
అమృతంలాంటి ప్రేమను పంచేది అమ్మ
అపురూపమైన కానుక అమ్మ
అమృతం కన్నా తియ్యనైన పలుకు అమ్మ
అందరిని ఆదరించే దేవత అమ్మ
అన్నింటిని మరిపించేది అమ్మ
అనుక్షణం నిన్ను కంటికిరెప్పలా కాపాడేది అమ్మ
అష్టకష్టాలు పడి కని పెంచే దేవతే అమ్మ
అన్నింటిలో మన వెనుక ఉండి నడిపించేది అమ్మ
అన్ని వేళల మనల్ని మురిపించేది అమ్మ
అలసటకు దూరం అమ్మ
అరుదైన రూపం అమ్మ

❋ ❋ ❋ ❋

# మాతృమూర్తి

– బి. లక్ష్మీపతి
బి.కాం., ప్రథమ

జగత్తును సృష్టించినది ఓ శక్తి
త్రిమూర్తులను సృష్టించినది ఓ మూలశక్తి
ప్రకృతిని సృష్టించినది ఓ ఆది శక్తి
ఆ శక్తే మాతృ శక్తి
పుష్పాల నుండి పరిమళాలు వెదజల్లినట్లుగా
గర్భం నుంచి వెలికి వచ్చే శిశువును చూసి
పురిటి బాధలను మరిచి
అమితమైన ఆనందంతో
స్వచ్ఛమైన ప్రేమతో
నీకంటూ నేనున్నా, ఏడవద్దని
గుండెలకు హత్తుకునేది మాతృమూర్తి
తన సంతానం కోరితే గుండెనైనా
కోసి ఇచ్చే త్యాగమూర్తి
తన సంతానానికి కష్టమేదైనా వస్తే
ప్రాణాలు అడ్డువేసైనా కాపాడే ధైర్యశాలి

రెండు అక్షరాల 'ప్రేమ' ను
రెండు అక్షరాల 'దయ'తో
రెండు అక్షరాల 'విద్య'ను నేర్పించి
రెండు అక్షరాల 'చెల్లి', 'అన్న', 'భార్య', 'బిడ్డ' అనే
బంధాలను ఏర్పరచి
చివరికి ఒంటరిగా మిగిలేది
త్యాగానికి మరో రూపం మాతృమూర్తి

❋ ❋ ❋ ❋

# అమ్మ నాకేమిచ్చిందనకు

– వై. తేజశ్వని
బి.కామ్. ప్రథమ

తన రక్తంలో రక్తం ఇచ్చింది
తన బలంలో బలం ఇచ్చింది
తన ఆహారంలో ఆహారం ఇచ్చింది
నిన్ను తొమ్మిది మాసాలు మోసింది
తన ప్రాణం ఫణంగా పెట్టి నీకు జన్మనిచ్చింది.
తన పాలతో నీకు కడుపు నింపింది.
నువ్వు నవ్వితే నవ్వింది
నువ్వు ఏడిస్తే ఏడ్చింది
నీ మల మూత్రాలు ఎత్తింది
నీకు తొలి గురువు అయ్యింది
నీకు రోగము వస్తే నర్సయింది
నీకు నిద్ర వస్తే లాలిపాట అయ్యింది
నీ పాలిట దైవమయింది.
వెన్నల కన్నా వానల కన్నా
అమ్మ ముద్దులు మాకిష్టం
జీవజాతి ఏదైన మాతృత్వం ఒకటే
ఇన్ని ఇచ్చిన అమ్మను
నాకేమిచ్చిందనకు

❀ ❀ ❀ ❀

# నేతన్న

– టి. నవనీత
బి.కామ్. ప్రథమ

నేతరా, చేనేతరా, చేతివృత్తిలో మేటిరా
మానం అభిమానం కాపాడిన ఘనతరా
కుటుంబం అంతా చేసినా ఆకలేమో తీరదాయె
పట్టు మగ్గం నేసిన పట్టెడన్నం దొరకదాయె
పోగు పోగు చూసి చూసి చూపు మందగించె
ఆ రాట్నం తిప్పి తిప్పి చేతులరిగిపోయె
నలుబదేండ్లు దాటకుండా నడుము వంగి పోయె
యాబదేండ్లు దాటకుండా ముసలి తనం వచ్చె
నేతరా, చేనేతరా, చేతి వృత్తిలో మేటిరా
గంజి బతుకు నీదిరా గంజిలో మెతుకేదిరా
నేతలెందరో మారినా నీ రాత మారలేదు
ఓట్ల పండగప్పుడే నీవు గుర్తుకొస్తావు
నేతన్నే దేశానికి నేతగా ఎదగాలి
నేతన్నను పలువురు మెచ్చాలి
నేతరా.... చేనేతరా.... చేతివృత్తిలో మేటిరా
మానం అభిమానం కాపాడిన నేతన్నే ఘనతరా

తరతరాలుగా వస్తున్న సాంప్రదాయ వృత్తి మీద అభిమానంతో కష్టాన్ని ఇష్టపడుతున్న నేతన్నల అంకిత భావాన్ని గుర్తిద్దాం. చేనేత వస్త్రాలు ధరించి వారిని ప్రోత్సహిద్దాం. అంతరించిపోతున్న ఈ కళని తెరమరుగవకుండా కాపాడుకుందాం.

❀ ❀ ❀ ❀

# మనసు మార్చుకో

– కె. పరశురాముడు

బి.కామ్. ద్వితీయ

కూతురు చదువు ఖర్చు కంటే
పెళ్ళి ఖర్చు ఎక్కువ
పోలీసుని చూస్తే భద్రత కంటే
భయమెక్కువ
సిగ్గు చాలా ఎక్కువ
అయినా జనాభా 121 కోట్లు
ఫోన్లు పగలకుండా స్ర్కీన్‌గార్డు వాడుతారు
తలని కాపాడే హెల్మెట్ పెట్టుకోరు
ఆఫీస్‌కి అందరు హడావిడి కానీ
ఎవరు టైమ్‌కి ఆఫీస్‌కి రారు
అస్సలు పరిచయం లేని వ్యక్తితో ఆడపిల్లలు మాట్లాడకూడదు
కానీ పెళ్ళి చేసుకోవచ్చు
గీత గొప్పదా! ఖురాన్ గొప్పదా! అని కొట్టుకుచచ్చిన వాళ్ళలో
వందమందిలో ఒక్కరు కూడా వాటిని పూర్తిగా చదివి ఉండరు
కాళ్ళకి వేసుకొనే చెప్పులు ఏసీ షాప్‌లో అమ్ముతారు
అన్నంలో తినే కూరగాయలు మురికి కాలువ పక్కన అమ్ముతారు.
మ్యాజిక్‌ని చేసే దొంగ బాబాల్ని నమ్ముతారు కానీ
లాజిక్‌ని చెప్పే సైంటిస్ట్‌ని అసలు నమ్మరు
అందుకే మార్చుకుందాం మన మనసుని.

* * * *

# భవిత

– కె. పవన్‌కుమార్

బి.ఎస్సీ. యం.పి.ఎస్. తృతీయ

కనుపాప అంచులు దాటి ! అందమైన
మానవ ప్రపంచాన్ని చూసి, తరిద్దామనుకుంటే,
ఎటుచూసినా, ఆశలు నిరాశల వలయాలు !
నడిచే దారులలో దేశాభివృద్ధికి ; నీరుగార్చే
నికృష్టపు బీభత్స ఆలోచనల సుడిగుండాలు !
మనిషి మనిషి మధ్య అనురాగాలు లేని
ఎడబాటును పెంచే ఎకసక్కెపు మార్పులు లేని
తీర్పులు ! నాగరిక ప్రపంచంలో నాగళ్ళకు
భూమండలాన్ని తగిలించి, ఆకాశ హార్మ్యంలో
వ్యవసాయ క్షేత్రాన్ని పండించినా ; రెండు పూటల
రైతన్నల ఆకలి తీరని, వలస బాటల
జీవిత కథా మండలాలు ఎన్నో..ఎన్నెన్నో...!
ఒక మనిషి ! ఒక జీవితం ! ఒక మర్మం !
ఒక కుటుంబం ! ఒక ధర్మం ! ఒక సందేశం !
ఒక సమాజం ! ఒక ఆదర్శం ! నవశకం !
నిరుద్యోగపు నీడలు ! ఉద్యోగ కర్తవ్యాలు
శ్రమజీవుల వేదనాభారాలు, పరిశ్రమల
పరివేదనలు ; సాంఘిక రాజకీయ, ఆర్థిక రంగాల
పటుత్వాలు ! మరి ప్రపంచపటంలో
దేశం ; నేటి వర్ధమానం, రేపటి భవిష్యానికి
ప్రగతి రథమై
విశ్వతేజమై విరాజిల్లాలి...భారత భవిత.

* * * *

# మంచి జీవితానికి మంచి మిత్రుడు

– టి. అఫ్రీన్ తాజ్
బి.ఏ. ప్రథమ

ప్రతి మొక్కకు నీరు కావాలి
ప్రతి మనిషికి అమ్మ ప్రేమ కావాలి
ప్రతి జన్మకు స్వచ్ఛమైన స్నేహం కావాలి
స్నేహం ఒక భావం
భావం ఒక జీవం
జీవం ఒక ప్రాణం
ప్రాణం ఒక రూపం
ఆ రూపానికి ప్రతిరూపమే స్నేహం
నా ఆశకు శ్వాస స్నేహం
నా ఊహకు ఊపిరి స్నేహం
నా తనువుకు ప్రాణం స్నేహం
నా నడకకు గమ్యం స్నేహం
అందరికీ ఆదర్శం స్నేహం
తాను కష్టాల సముద్రంలో మునుగుతున్నా
తన వారిని సుఖాల తీరానికి చేర్చడానికి
ప్రయత్నించే వాడే నిజమైన స్నేహితుడు
మాటలలో పుట్టి చూపులతో మొదలయ్యేది
కాదు స్నేహమంటే
మనసులో పుట్టి
మట్టిలో కలిసేంత వరకూ
తోడుగా ఉండేదే స్నేహం....!

స్నేహానికి జాతి లేదు, కులం లేదు, మతం లేదు, నమ్మకమే పునాది. నీ వెనుక ఏముంది, ముందేముంది... అనేది నీకనవసరం. నీలో ఏముంది అనేది ముఖ్యం... తొలి శ్వాస తీసుకొని ఏడుస్తావు, తుది శ్వాస విడుస్తూ ఏడిపిస్తావు. రెండు ఏడుపుల మధ్య నవ్వుతూ నవ్విస్తూ గడిపేసే కాలమే జీవితం.

మంచి మిత్రున్ని పొందడమే మంచి జీవితం.

❀ ❀ ❀ ❀

# ఓ ! రైతన్నా!

– జి. ఎర్రిస్వామి
బి.కామ్.,

రైతన్నా ! ఓ రైతన్నా...!
అన్నపూర్ణ దేశాన ఒకనాడు నీ జీవితం గొప్పది అనేవారు
నేడు వ్యవసాయ దేశాన బతుకు హీనమంటుంటే
నా కడుపు తరుక్కుపోతోంది !
ప్రతి మనిషికి తన వృత్తిలో సంతోషముంటుంది.
నీ వృత్తిలో కష్టాలు, కడగల్లు తప్ప మరేమి లేవు !
ఓ రైతన్నా ! నీ వ్యవసాయాభివృద్ధి చేస్తామని
రాజకీయ నాయకులు
ఓట్ల కోసం వస్తారు, హామీలు ఇస్తారు ! గెలచిన
వెంటనే నీకు పెడతారు ఎసరు.
ఎరువుల రేట్లు పెంచుతారు. కరెంటు కోతలు పెడతారు
ఉన్న డబ్బంతా పెట్టుబడి పెట్టి పంటలేస్తే
ఇక మిగిలింది అప్పు మాత్రమేనంట !
అప్పుల వడ్డీలు పెరిగేను, నీ నడ్డి విరిగేను !!
బ్యాంకు అప్పు తీర్చలేకపోతే భూమి వేలం వేస్తారు
ఒక వైపు కూతురి పెళ్ళి చేయలేని
పరిస్థితి వచ్చేను !
వీటన్నింటిని ఎదిరించలేక విధికి తలవంచెను,
రైతన్న గుండె ఆగెను !!
రైతన్నా ! నీ మరణానికి కారణం ఎవరన్నా !
కరెంట్ కోతలుండవని హామీ ఇచ్చిన రాజకీయ
నాయకులది,
బ్యాంకు రుణమాఫీ చేయకుండా నోటీసు పంపిన
ప్రభుత్వానిది,
రైతన్నను ఆదుకోని ప్రభుత్వమెందుకు ?
వెంటనే గద్దెదించాలి !
నా దేశ రైతన్నలారా ! మేలుకోండి !
ఓటు హక్కును లంచానికి అమ్ముకోకండి,
మీ జీవితాన్ని మీరే నట్టేట ముంచుకోకండి.

❀ ❀ ❀ ❀

# తెలుసుకో...!

– బి. ఝాన్సీ రాణి
బి.కామ్., ప్రథమ

జీవితంలో మంచి వారి కోసం
అన్వేషించ వద్దు ముందు నీవు మంచిగా మారు
బహుశా నిన్ను కలిసిన
వ్యక్తికి మంచి మనిషి
అన్వేషణ పూర్తి కావచ్చు నేమో
గెలుపు భారమైనా భరించు
ఓటమిని తేలికగా
అంగీకరించకు
నా దగ్గర ప్రేమ తప్ప
మరొక ఆయుధం లేదు
ప్రపంచంతో స్నేహం చేసుకోవడమే నా గమ్యం
ప్రశ్నించని వాడు
ఏ విషయాన్ని నేర్చుకోలేడు.
నిరంతరం వెలిగే సూర్యున్ని చూసి
చీకటి భయపడుతుంది
అలాగే నిరంతరం శ్రమించేవాన్ని చూసి
ఓటమి భయపడుతుంది.
నవ్వు వెనుక బాధను
మౌనం వెనుక మాటలను
కోపం వెనుక ప్రేమను
అర్థం చేసుకొనే వాళ్ళే
నిజమైన స్నేహితులు
అతి చిన్న విత్తనం భూమిని చీల్చుకొని, మొక్కగా
ఎదిగి ఎలా అయితే మహా వృక్షం అవుతుందో
అలాగే
ఎన్ని అవరోధాలు ఎదురైనా, వాటిని అధిగమిస్తూ
మన లక్ష్యాన్ని చేరుకోవాలి
పెద్దోన్ని అని పేదోన్ని
చిన్న చూపు చూడకు
ఎవరైన తినేది ముద్ద
అన్నమేనని మరువకు
మట్టిలో ఎన్ని మలిన
పదార్థాలు చేరి ఉన్నా దానితో
విగ్రహాలు చేసినపుడు వాటిని
పూజిస్తారు. అప్పుడు మట్టిని
చూడరు. మీ ఇష్టదైవాన్నే
చూస్తారు. అట్లే ప్రతి మనిషిలోని
మంచిని మాత్రమే చూడండి
చెడుని చూడకండి
ఓ చుక్క నీరు
ప్రాణాలను నిలిపినట్లే
ఓ చిన్న సాయం
జీవితాలను కాపాడుతుంది.
నిజాన్ని ఏనాటికి నువ్వు మార్చలేవు
నిజం ఏనాటికైనా నిన్ను
మార్చి తీరుతుంది.
అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించడం ఎంత నిజమో
పోరాడి ఓడినవాడు తిరిగి గెలవడం అంతే నిజం
ఎదుటి వారి ఆలోచనల్ని
గౌరవించక పోయినా పర్లేదు
కాని అపహాస్యం చేయకండి
ప్రతి ఒక్కరిలో ఏదో ఒక
గొప్పతనం ఉంటుంది
మనకు దాన్ని చూసే
గుణం ఉండాలి
అభినందించే మంచి మనసుండాలి
ఆడపిల్ల అంటే మరో అమ్మ
అమ్మే సృష్టికి మూలం
అమ్మను రక్షించుకుందాం !
అవకాశాల కోసం కలిసే స్నేహాలు
అవసరాల కోసం కలిసే బంధుత్వాలు
ఎప్పటికీ శాశ్వతంగా నిలబడవు.
నిన్ను నువ్వు తెలుసుకో.

# సుఖానికి మంత్రం

– సి. నీలవేణి

బి.కామ్., ప్రథమ

ప్రసిద్ధి చెందిన కళింగ దేశానికి ఆభరణంగా నిలిచిన నగరం పీఠకాపురం. ఆ నగరంలో సభాపతి మంచి వేద శాస్త్ర పండితుడు మరియు తాత్త్వికుడు. ఒకనాడు రవి అనే వ్యక్తి సభాపతి దగ్గరకు వచ్చాడు. "నేను మిక్కిలి కష్టాల్లో ఉన్నాను. మీరు సుఖజీవనాన్నిచ్చే మంత్రాన్ని ఉపదేశిస్తారని విని చాలా దూరం నుండి వచ్చాను దయచేసి నాకూ ఆ మంత్రోపదేశం చేయండి", అని అన్నాడు.

రవి మాటలకు సభాపతి నవ్వి "సుఖజీవనాన్నిచ్చే మంత్రమేదీ నా దగ్గర లేదు నాయనా" అన్నాడు. అప్పుడు రవి "నన్ను నిరాశపరచకండి అంత దూరం నుండి వచ్చి, నేను మంత్రం తీసుకోకుండా వెళ్ళలేను" అన్నాడు.

"వీడికి తత్త్వజ్ఞానం చెబితే అర్థం చేసుకోలేడు, తపస్సు–సాధనలు గురించి చెబితే నేను అశక్తుణ్ణి అంటాడు అందువల్ల తనను తాను తెలుసుకునేలా చేయాలి" అని ఆలోచించుకుని, "మంత్రం చెబుతానుగానీ, సుఖ జీవనం అనుభవించే వారి కోటు నువ్వు ఎలాగైనా తీసుకురావాలి" అన్నాడు సభాపతి రవితో.

''అంతేనా ! నేనిప్పుడే తీసుకొస్తాను. పీఠకాపురంలో ఎందరో ధనాఢ్యులు, వ్యాపారులు, లక్షాధికారులున్నారు. వారిలో సుఖవంతుడయిన వాడి కోటు దొరకడమెంత సేపు" అని అన్నాడు రవి.

సుఖవంతుడు అంటే వాడి దృష్టికి ధన ధాన్య వ్యాపారాదుల్లో సంపన్నుడైన వాడు మాత్రమే ! ఆ ఆలోచనతో రవి ఒక పెద్ద వ్యాపారి దగ్గరకు వచ్చాడు. నాకు మీ ధనధాన్యాదులేవీ వద్దు కేవలం మీ కోటు కావాలి అన్నాడు.

ఆ వ్యాపారి విస్మయుడై "కోటు కావాలంటే ఒకటేం ఖర్మ నాల్గైదు తీసుకోండి. కానీ, కోటు ఎందుకోసం మీరడుగుతున్నారు" అన్నాడు. ఎవరైనా సుఖవంతుడైన వ్యక్తి కోటును తీసుకువస్తే నేను నీకు సుఖజీవన మంత్రాన్ని చెబుతానని సభాపతి నాతో అన్నాడు. నాకు మీ అంత సుఖవంతుడు పీఠకాపురంలో ఎక్కడా కనపడలేదు. అందుకే మీ కోటు అడిగాను" అన్నాడు రవి.

"నువ్వు నన్ను సుఖవంతుడిగా తలస్తున్నావు కానీ నేను సుఖవంతుణ్ణికాదు". అని మరలా వ్యాపారి చెప్పాడు. "మీకు కోటు ఇవ్వాలని లేకపోతే ఇవ్వకండి, కాని అబద్ధం చెప్పి నన్ను హతాశుణ్ణి చేయకండి" అన్నాడు రవి. "మీ దగ్గర ధనవైభవాలూ సుఖసాధనాలు దాసదాసీ జనాలు ఇందరున్నప్పటికి దుఃఖితుడిగా మీరు మిమ్ములను తెలుపుకోవద్దు." అని ఆశ్చర్యంగా పలికాడు రవి.

"నేను నిజమే చెబుతున్నాను నీకు నా మాటలపై విశ్వాసం లేకుంటే ఇక్కడ నాలుగైదు రోజులుండి పరీక్షించుకోవచ్చు" అన్నాడు వ్యాపారి. భోజన వసతి సౌకర్యాలు వ్యాపారి కల్పించగా రవి అక్కడే ఉండి పోయాడు. రెండవ రోజు ఉదయం అతను వ్యాపారి కార్యాలయంలోకి ప్రవేశించబోగా ఎవరో మాట్లాడుకుంటున్న శబ్దాలు వినవచ్చాయి. రవి శ్రద్ధగా వినగా ఆ మాటలు వ్యాపారి, అతడి భార్యవనీ తెలిసింది. "అంతగా అరవకే! బయట అతడు కూర్చుని ఉన్నాడు. అతడు వింటే ఏమనుకుంటాడు?'' అని వ్యాపారి నచ్చచెబుతున్నాడు. అయినప్పటికి వ్యాపారి భార్య వినడము లేదు. ఇంతలో వ్యాపారి ఏడుపు వినిపించింది. దాంతో రవికి వ్యాపారి తన భార్యవల్ల దుఃఖితుడై ఉన్నాడని తెలిసింది. తన భార్య తన మాటలు విని తనని గౌరవిస్తుంది కనుక వ్యాపారికన్నా తనే సుఖవంతుడినని గ్రహించి నిశ్శబ్దంగా అక్కడి నుండి బయటికొచ్చేశాడు.

ఆ పిదప అతడో భూస్వామి దగ్గరకు వెళ్ళాడు. అతడు కూడా వ్యాపారి అన్నట్లే అన్నాడు. రవి అక్కడే ఆ రోజు ఆగి, తెల్లవారాక భూస్వామి కొడుకుతో గొడవ పడడం చూశాడు మరలా ఓ దుకాణదారుని వద్దకు వెళ్ళాడు.

కొనుగోలుదార్లతో అతడి దుకాణం సందడిగా ఉన్నది. డబ్బు వానలా కురుస్తోంది. సందడంతా తగ్గిన తరువాత తిరిగి తన పాత ప్రశ్న వేశాడు రవి. "నా దగ్గర ధనం బోలెడుంది కాని నేను సుఖంగా నిద్రపోలేను కడుపునిండా తినలేను. ఈ అమ్మకాలు – కొనుగోళ్ళతో ఏ మాత్రం వీలు చిక్కదు, నిద్ర మాత్రలు మింగాల్సి వస్తోంది" అని వాపోయాడు దుకాణదారుడు.

రవి అక్కడి నుండి బయటికొచ్చి మరల ఎందరెందరినో కలిశాడు అయినప్పటికి కోటు పుచ్చుకోదగ్గ సుఖవంతుడెవ్వరినీ కలవలేకపోయాడు.

చివరికి చెట్టు క్రింద కూర్చున్న ఒక ఫకీరును చూసి "మహాత్మా! మీరు మిక్కిలి సుఖవంతులుగా కనిపిస్తున్నారు" అన్నాడు రవి.

ఫకీరు శాంతంగా చిరునవ్వు నవ్వుతూ "నిజమే! నేను ఎంతో సుఖంగా ఉన్నాను. నేను సుఖంగా ఉన్నవారిని చూసి ఈర్ష్య చెందను. ధనధాన్య వస్తు వాహనాదుల్ని, భార్యా సంతానాదుల్ని నేనెప్పుడూ కోరను. దొరికిందేదో తిని దాంతో సంతోషం పొంది పరమాత్ముణ్ణి భజిస్తూ ఆనందంగా జీవితాన్ని గడుపుతుంటాను". అన్నాడు.

"అలాగే, అయితే మీ కోటు నాకివ్వండి" అన్నాడు రవి. "నా దగ్గర ఈ గోచి తప్ప వేరేమీ లేదు. నీకు సుఖజీవన రహస్యాన్ని తెలపాలనే సభాపతి కోటు తెమ్మన్నాడు. ప్రతిక్షణం సర్వత్రా తృప్తితో సంతోషంగా జీవించటమే సుఖానికి మూలమంత్రం" అన్నాడు ఫకీరు.

సుఖజీవన మంత్రమేమిటో రవికి తెలిసివచ్చింది. తిరిగి సభాపతి దగ్గరకు వెళ్ళాల్సిన అవసరం లేకపోయింది.

కోరికలకూ ఆశలకు దూరంగా ఉండటమే సుఖ జీవన రహస్యం. ఏదైనా వస్తువును కోరుకుంటే మనిషిలో తృష్ణ జాగృతమవుతుంది. దాంతో ఆ వస్తువుకై పరుగులు తీస్తాడు. దాని వల్ల అతడికున్న సుఖమంతా వెంటనే తొలగిపోతుంది. చివరికి అతనికి మిగిలేది నిరంతర దుఃఖమే !

* * * *

# తీరని ఋణం

– ఎ. తరుణ్ ఆదిత్య

బి.ఎస్సీ, ప్రథమ

అందరికి నా నమస్కారములు. 'లక్ష్యం' అనే గమ్యాన్ని చేరుకోవడానికి సమాజం అనే దారిలో పడుతూ లేస్తూ ప్రయాణిస్తున్న మీ అందరికి ఒక చిన్న ప్రశ్న. "లోకంలో అన్నింటికన్నా గొప్ప దైవం ఏవరు ?". "ఇందులో ఏముంది హిందువైతే శివుడు అంటాడు, క్రైస్తవుడైతే జీసస్ అంటారు, ముస్లిం అయితే అల్లాహ్ అంటారు" అని సమాధానం ఇస్తారా ? కానే కాదండీ నిజానికి ఆ గొప్ప దైవం "అమ్మ". ఆడవాళ్ళంటనే ఒక గౌరవం, ఆడపిల్లగా పుట్టడమే ఒక అదృష్టం, అదే అమ్మ అవ్వడం ఒక అద్భుతం. మన భూమిని భూమాతగాను, మన భారత దేశాన్ని భరతమాతగాను, మన భాష అయిన తెలుగును తెలుగు తల్లిగాను భావిస్తాం. మన సంతోషం కోసం, మన మంచి భవిష్యత్తు కోసం అమ్మ ఎంతగానో శ్రమిస్తుంది. మనం ఏడుస్తూ బాధపడితే మనకంటే పది రెట్లు బాధపడుతుంది. మనం సంతోషంగా ఉంటే మనకంటే పది రెట్లు సంతోషంగా ఉంటుంది. మనం ఒక పూట తినడం కోసం తను మూడు పూటలా పస్తులుండటానికైనా వెనుకాడదు. సాధారణంగా ఒక దెబ్బ తగిలితేనో లేదా కాలితేనో మనం విలవిలాడిపోతాం. కానీ ప్రసవించే సమయంలో ఒక తల్లి ఎంత నొప్పి భరిస్తుందో తెలుసా ! మాటలకందని నొప్పి తనది. కానీ ఎందుకు భరిస్తుంది అని అంటే తనకు పుట్టబోయే బిడ్డ కోసం తాను భరించే నొప్పి చాలా చిన్నదిగా అనుకుంటుంది కాబట్టి. కానీ సమాజంలో ఇప్పుడు ఎంతో మంది తమ తల్లిని పుట్టినప్పుడే నొప్పించడం కాకుండా ఇప్పటికీ కొన్ని

మాటలతో, చేష్టలతో ఇంకా నొప్పిస్తున్నారు. మన సమాజం ఎంత దిగజారిందంటే ప్రేమలో ఓడిపోతేనో, ఉద్యోగం రాలేదనో, మంచి ర్యాంకు రాలేదనో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కానీ వారు ఒక్కసారి వారి తల్లి గురించి ఆలోచిస్తే ఆ పని చేయరు. మనల్ని ఎల్లప్పుడూ తను ప్రోత్సహిస్తూనే ఉంటుంది. శ్వాస విడిచేంతవరకు మనల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. మనం ఏదైనా వస్తువు వేగాన్నో, అందాన్నో, ప్రేమనో, గొప్పదానినో, గాలితో, సూర్యుడుతో, ఆకాశంతో పోలుస్తాం కానీ, సూర్యుడుతోనో, ఆకాశంతోనో, దేనితోనైనా పోల్చలేనిది అమ్మ మనస్సు. నేను దైవంగా భావించే స్వామి వివేకానంద అంతటి వారే తన తండ్రి మరణించి కష్టకాలంలో ఉన్న సమయంలో తన తల్లి కడుపునిండా తినడం కోసం, తను బయట తన స్నేహితులతో విందు చేశానని అబద్ధం చెప్పి తన తల్లి కడుపునింపేవారు. అలాంటప్పుడు మనం తింటూ మన తల్లికి తినిపిస్తూ తన కడుపునింపలేమా! అంతెందుకు మన పురాణాలు చదివితే తెలుస్తుంది అమ్మ పాత్ర ఎంత గొప్పదని.

మనం గొప్ప వాళ్ళ నుండి నేర్చుకోవలసిన అంశం ఒకటుంది. గొప్పవారు తమ విజయానికి కారణం వారి తల్లిదండ్రులనే చెబుతారు. ఈ కాలంలో చాలామంది తమ తల్లిదండ్రులు వృద్ధులవగానే చదువు కారణంగానో, పెళ్ళి కారణంగానో వారిని వృద్ధాశ్రమాలలో చేరుస్తున్నారు. వారు ఎంత పెద్ద తప్పు చేస్తున్నారో వారికి వృద్ధ వయస్సు వస్తే కానీ తెలియదు. తల్లి తనకంటే తన పిల్లలనే ఎక్కువ ప్రేమిస్తుంది. ఉదాహరణకి మీ తల్లి ఒక కాలుతున్న ఇంటిలో చిక్కుకుంది అనుకోండి, మీరు మీ ప్రాణాల్ని తన ప్రాణాల్ని కాపాడటానికి 1 శాతం అవకాశం మాత్రమే ఉంది. ఏం చేస్తారు ? ఎలాగో కాపాడే అవకాశాలు తక్కువ కాబట్టి మన ప్రాణాలు ఎందుకు పోగొట్టుకోవడం అని అంటారా ? లేదా ప్రాణాలకు తెగించి కాపాడతారా ? మీలో ఎన్నో ఆలోచనలు వస్తుంటాయి. కానీ తన బిడ్డ అలా మంటల్లో చిక్కుకున్నాడంటే, ఆ బిడ్డను కాపాడటానికి ఆ తల్లే కాదు ఏ తల్లైనా కాపాడాలా ? వద్దా ? అని నిమిషం కూడా ఆలోచించదు. వెంటనే మంటల్లోకి దూకి తన బిడ్డను కాపాడుకుంటుంది లేదా బిడ్డతోపాటు తాను కూడా ప్రాణాలిస్తుంది. అంత గొప్పది తల్లి అంటే. తల్లిని పొగడడం అంటే తండ్రిని కించపరచడం అనా ! కానే కాదు. తల్లి గొప్పతనాన్ని చెప్పడం కోసం మీకు ఉదాహరణ చెప్పాను కదా, కానీ తండ్రి గొప్పదనాన్ని వివరించడానికి నా జీవితంలో ఓ నిజమైన సంఘటనను చెబుతాను వినండి.

ఆ రోజు జూలై 23, రాత్రి 9:30 ని॥ల సమయంలో ఇంటికి వెళ్ళాలని సైకిల్‌లో బ్రిడ్జి మీద వేగంగా, కష్టపడి తొక్కుతూ వెళ్తున్నా, నేను బ్రిడ్జి మీద సైకిల్‌పై వెళుతున్న ప్రతిసారి నాకు నేను ఒక పాఠం చెప్పుకునేవాన్ని. అది ఏమంటే 'జీవితం అనేది ఒక ప్రయాణం, బ్రిడ్జిని దాటాలంటే మొదటి సగం వరకు చాలా కష్టపడి సైకిల్ తొక్కాలి, చమట కూడా చిందించాలి. కానీ సగం బ్రిడ్జి తరువాత మనం ప్రయాణం ఇంకా సాఫీగా, మనం తొక్కకపోయిన హాయిగా వెళ్ళిపోవచ్చు. అలాగే జీవితం కూడా అంతే ఒక వయస్సు వరకు కష్టపడితే చాలండి, మిగతా జీవితం అంతా సంతోషంగా గడిపేయవచ్చు. చిన్నప్పుడే సంతోషంగా, జాలీగా ఉండాలనుకోవడం మూర్ఖత్వం. అసలు విషయానికొస్తే నేను సరిగ్గా సగం బ్రిడ్జి వరకు రాగానే ప్రక్కనే నాకు ఎదురుగా ఒక ముసలి వ్యక్తి చాలా కష్టపడి నడుస్తుండటం చూశాను. అతన్ని దాటేసి వెళ్ళిపోయాను. కానీ ఒకవేళ అతను అదుపుతప్పి రోడ్డు మీదగానీ! కిందకుగానీ పడితే! చూస్తూ చూస్తూ ఒక ప్రాణాన్ని ఎలా వదిలేస్తాం. ఒక ప్రాణాన్ని కాపాడలేని ఈ ప్రాణం ఎందుకు అనిపించి సైకిల్ వెనక్కు తిప్పి అతడు వెళ్తున్న దారిలోనే నేను వెళ్తున్నట్టు నటించి అతడికి నా చేయి సహాయం అందించాను. అతడు నిమిషానికి కనీసం పది అడుగులు కూడా వేయలేకపోతున్నాడు. ఒక మధ్య తరగతి కుటుంబ సభ్యునిలా ఉన్నాడు. అలా ఆయనతో గడిపిన సమయంలో తెలిసింది నాకు, అతని కొడుకులు ఈయన బ్రతికుండగానే ఆస్తిని పంచుకొని వెళ్ళిపోయారు. పట్టించుకోవడం

మానేసారు. పైగా ఈ ముసలాయన తనకు వస్తున్న ఫించన్‌తో తన మనవళ్ళని చదివిస్తున్నాడు. "మీ కొడుకుల మీద మీకు కోపం లేదా?" అనగానే ఆయన సమాధానానికి ఆశ్చర్యపోయా. "వాళ్ళు సుఖంగా ఉంటే చాలు, నా బ్రతుకేముంది గడిచిపోతుంది" అన్నాడు. నా కళ్ళలో నీరు ఆగలేదు. తల్లిదండ్రుల మన్నన పొందితే చాలు జీవితం సుఖమయం అవుతుందని చెప్పారాయన. ఎన్నో గొప్ప విషయాలు చెప్పారు. ఆ రాత్రి నాకు నిద్ర సరిగా పట్టలేదు. తండ్రి ఆలోచనలు ఇంత గొప్పగా ఉంటాయా ! అని అనిపించింది. తల్లిదండ్రులిద్దరు గొప్పవాళ్ళే, మనం వాళ్ళని ఎల్లప్పుడూ గొప్పగానే చూడాలి. అన్నట్టు నా ప్రియమైన సోదరీమణులకు చిన్న విన్నపం. మీరు మీ జీవితంలో 'భార్య' అను అమూల్య స్థానాన్ని దక్కించుకుంటారు. మీరు మీ తల్లిదండ్రులను ఎలా ప్రేమిస్తారో, ఎలా చూసుకుంటారో మీ భర్త తల్లిదండ్రులను కూడా అదే విధంగా చూడండి. అప్పుడే మీరు బాగుంటారు. మీ కుటుంబం బాగుంటుంది. మన దేశం బాగుంటుంది. అయినా తల్లిదండ్రుల గొప్పతనాన్ని ఒక గంట, ఒక రోజు, ఒక వారం, ఒక నెల, ఒక సంవత్సరం కాదు, ఒక జీవిత కాలమే చాలదు వర్ణించడానికి. కానీ నాకు తెలిసింది ఈ రెండు పేజీలలో రాశాను. తల్లిదండ్రుల గురించి తప్పుగా మాట్లాడినట్లైతే నన్ను క్షమించండి. కానీ అదే తల్లిదండ్రుల విషయంలో మీరు ఏదైనా తప్పు చేసినట్లయితే వెంటనే సరిచేసుకోండి...

❋ ❋ ❋ ❋

# చదువు - సంస్కారం

**– కె. నిరంజన్**

బి.బి.ఏ., ప్రథమ

నూతన విద్యా సంవత్సరం ఆరంభం. విద్యాలయాలు పునఃప్రారంభం. చదువుల పందెంలో విద్యార్థుల పోరాటం. పిల్లల ర్యాంకుల కోసం తల్లిదండ్రుల ఆరాటం..వెరసి ప్రతీ సంవత్సరం వేలామంది విద్యావంతుల ఆవిర్భావం.

"విద్యయే అన్ని సమస్యలకు పరిష్కారం" అని స్వామి వివేకానంద సూచించారు. అయితే మరి, ప్రతి సంవత్సరం లక్షల మంది విద్యావంతులు, ప్రతిభావంతులు, మేధాసంపన్నులు ఉద్భవిస్తున్న నేటి సమాజంలో సమస్యలన్నీ పరిష్కారమయ్యాయా ? అందరూ ఆనందంగా, సంతృప్తిగా జీవించగలుగుతున్నారా ? నిజానికి నేటి సమాజంలో చదువుతో పాటు సంస్కారం, విలువలు, ఓర్పు నేర్పు, ధైర్య సాహసాలుగల వ్యక్తులే ఈ దేశానికి, సమాజానికీ అవసరమనీ, అలాంటి వ్యక్తులవల్లే మన దేశ ప్రగతి సాధ్యమవుతుందని భావిస్తే అత్యంత ప్రతిభాశాలి, ధైర్యశాలి, మేధావి, శ్రమజీవి అయిన హిట్లర్ కూడా అభినందనీయుడే కదా ! కానీ 'ప్రపంచ చరిత్రలో అతడొక నియంతగా, క్రూరుడిగా, దుర్మార్గుడిగా, నిలిచిపోయాడు.

- ✦ హిట్లర్ ఎంత ప్రతిభావంతుడైనప్పటికీ అతడిలో ప్రేమ, కరుణ, సేవ, నిస్వార్థం, పరోపకారం మొదలైన మానవతా విలువలు కొరవడడం వల్లనే అతడు ఒక దురాత్మునిగా పరిగణింపబడ్డాడు, అబ్రహాం లింకన్, అబ్దుల్ కలాం లాంటి వారిని మహాత్ములుగా యావత్ ప్రపంచం అభినందిస్తూ ఆరాధిస్తోంది. అందుకు కారణం వారిలో ప్రతిభతో పాటు పవిత్రత, విద్యతో పాటు వివేకం, మేధాశక్తితోపాటు విలువలు అలవరచుకున్నారు కాబట్టి !
- ✦ స్వామి వివేకానంద దృష్టిలో విద్య అంటే హృదయ వికాసాన్ని విలువలని కలిగించేది అని. అలాంటి విద్యవల్లే సమస్యలు పరిష్కరింపబడతాయన్నారు.

✦ అలాగే గాంధీజి దృష్టిలో ''ఒక వ్యక్తి ఎంత చదువుకున్నప్పటికీ సంస్కారం లేకపోతే అలాంటి వ్యక్తివల్ల అన్నీ సమస్యలే అని కూడా మనం గ్రహించాలి.

✦ చదువు–సంస్కారం : 'చదువు–సంస్కారం' అనే పదబంధాన్ని విననివారు ఉండరు. ఒకప్పటి సమాజంలో "సంస్కారంలేని చదువు ఎందుకు" ? అని అందరూ హేళన చేసేవారు. ఎందుకంటే సంస్కారం లేని చదువు వ్యర్థం, అనర్థం కూడా ! నేడు ఎంత చదువుకున్నాం, ఎంత ఆర్జిస్తున్నాం. ఎంత ఉన్నత స్థితిలో ఉన్నాం అనే ఆలోచనే గానీ, ఎంత సంస్కార వంతులమయ్యామనే విషయాన్నే మరచిపోయాం.

✦ మన భారతీయ సంస్కృతిలో చదువుతో పాటు సంస్కారానికి కూడా సమానమైన ప్రాధాన్యమివ్వబడింది. తల్లిదండ్రులను సేవించడం, స్త్రీలను, గురువులను గౌరవించడం, కష్టాల్లో ఉన్నవారికి సహాయపడటం మొదలైన విలువలకు 'కేంద్రం' మన భారతదేశం. నిజానికి సంస్కారం అలవడడానికి చదువుకోనక్కర్లేదు, అలాగైతే పశుపక్ష్యాదులు ఏం చదువుకున్నాయి ? కానీ కొన్ని సందర్భాల్లో వాటికున్న సంస్కారం మనకు ఈ రోజుల్లో లేకుండపోతోంది. ''చదువు అనేది విలువలను పెంచాలేగానీ, అహంకారాన్ని పెంచకూడదు" అనేదే నా భావన.

***''మిమ్మల్ని బలహీనపరిచే ప్రతి ఆలోచననూ తిరస్కరించండి. ఇప్పుడు మనకు కావలసినది మనుషులుగా వికసింపజేసే విలువలు, ధీరులుగా తయారుచేసే విద్య మాత్రమే".***

— స్వామి వివేకానంద

* * * *

# న్యూ ఇయర్ గురించి మనకు తెలియని నిజాలు

**– జి.తేజేశ్వర్‌రెడ్డి**

యం.పి.సి.ఎస్., తృతీయ

✦ ప్రపంచమంతా 2017లోకి అడుగుపెట్టింది కదా ! కానీ ఇథియోపియాలో ప్రస్తుతం 2009 సం॥ నడుస్తోంది. ఇక్కడ వీరి క్యాలెండర్‌లో మొత్తం 13 నెలలు ఉంటాయి. ఇక్కడ వీరు సెప్టెంబర్ 11వ తేదీన న్యూ ఇయర్ జరుపుకొంటారు.

✦ మనకు తెలిసిన రష్యాలో న్యూ ఇయర్ వేడుకల్ని సం॥లో రెండుసార్లు జరుపుకుంటారు. జనవరి 1వ తేదీన మనలాగే ఒకసారి, జనవరి 14వ తేదీన రెండవసారి జరుపుకొంటారట.

✦ మన దేశంలో డిసెంబర్ 31 మధ్యాహ్నం 3:30 ని॥ల అవుతుండగానే పసిఫిక్ మహా సముద్రంలో 'సమోవా' దేశం న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొంటుంది. సమోవా తరువాత ఒక గంటకు న్యూజిలాండ్‌లో జరుగుతాయట.

✦ ఈ న్యూ ఇయర్ జరుపుకోవడంలో మనకంటే అయిదున్నర గంటల ముందుంటుంది ఆస్ట్రేలియా.

✦ జపాన్ మనకంటే మూడున్నర గంటలు ముందే కొత్త ఏడాదిలోకి అడుగు పెడుతుందట. చైనా మనకంటే రెండున్నర గంటల ముందు మరియు భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్‌లు 30 నిమిషాల ముందు న్యూ ఇయర్ వేడుకలు చేసుకుంటాయి.

✦ మన భారత దేశం కాలమానం ప్రకారం ఒకటవ తేదీ తెల్లవారుజామున నాలుగన్నరకు అత్యధికంగా 43 దేశాలు కొత్త సంవత్సరంలోకి అడుగుపెడతాయట. అంటే మనకు తెల్లవారుజామున 4:30 అయినప్పుడు వాళ్ళకు రాత్రి 12 గంటలు అన్నమాట. ఇందులో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్

✦ మనకు ఉదయం 10:30 ని॥లు అయినపుడు అమెరికాలోని న్యూయార్క్ వేడుకలు మొదలవుతాయట.

✦ ప్రపంచవ్యాప్తంగా జరిగే న్యూఇయర్ వేడుకల్లో ఆస్ట్రేలియాలోని సిడ్నీ హార్బర్‌లో జరిగే వేడుకలను ప్రధానంగా చెప్పుకోవాలి. ఎందుకంటే ఆ రోజు సిడ్నీ హార్బర్ బ్రిడ్జిపై నుండి 80 వేల రకాల మందుగుండు సామాగ్రిని పేలుస్తారట. 65 కీ.మీ. మేర ఉన్న తీరమంతా దాదాపుగా పదిలక్షల మంది వీటిని చూడటానికి వస్తారట. క్రిందటి సంవత్సరం న్యూ ఇయర్‌కి ఇక్కడ కాల్చిన బాణాసంచా విలువ దాదాపు 48 కోట్ల రూపాయలట.

✦ న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ గార్డెన్‌లో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొనేందుకు దాదాపు పదిలక్షల మంది ఒక చోట చేరుతారట. అందులో ఐదో వంతువాళ్ళు వివిధ దేశాల నుండి అక్కడ జరిగే వేడుకలను చూడటానికి వచ్చేవారేనట. ఇక్కడ దాదాపు 900 కిలోల రంగుల కాగితపు ముక్కలను జనం మీదకు జల్లుతారట.

✦ చివరగా న్యూ ఇయర్ వేడుకలు 'అమెరికన్ సయోవా'లో ముగుస్తాయట. ఈ ప్రాంతం అమెరికా పరిధిలోకి వస్తుంది. అప్పటికి భారత్‌లో సమయం సాయంత్రం నాలుగున్నర.

ఇక్కడ మీరు ఒక విషయం గమనించాలి. ఫ్రెండ్స్ న్యూ ఇయర్ వేడుకలు అన్నింటికంటే ముందుగా పసిఫిక్ మహాసముద్రంకి సంబంధించిన 'సయోవా' చివరగా ముగిసేది 'అమెరికన్ సయోవా' రెండింటి పేరు సయోవానే కదా !

అన్నట్టు చెప్పడం మరచాను....

2006, 1995, 1989, 1978, 1967, 1961, 1950, 1939, 1933, 1922 ఈ సంవత్సరాలలో క్యాలెండర్లను 2017 క్యాలెండర్‌గా వాడుకోవచ్చు. ఎందుకంటే ఆ రోజుల్లో వచ్చే వారాలు, తేదీలు, నెలలు అన్నీ ఒకే విధంగా ఉంటాయి. నమ్మకం లేకపోతే ఒక్కసారి చెక్ చేసుకోండి.

❀ ❀ ❀ ❀

# గురుదేవో భవ

– యం. గౌతమి

బి.ఎస్సీ,

బంగారం గొప్పదే, ఇనుమును బంగారంలా మార్చే పరసవేది ఇంకా గొప్పది. కాని దానికంటే గొప్పవారు గురువు. పరసవేది ఇనుమును బంగారంగా మారుస్తుంది. కాని పరసవేదిని బంగారుగా మార్చలేరు.

గురువు శిష్యుణ్ణి మరో గురువుగా తీర్చిదిద్దుతాడు. అంటే మారుస్తున్నాడు కానీ, గురువు తనను తాను గురువుగా భావిస్తే ప్రమాదం ఉంది. 'గురువులో శిష్యుడు దైవాన్ని దర్శిస్తే గురువు నుండి జ్ఞానం ప్రసరిస్తుంది'

'సర్వదేవమయమైన గురువు యొక్క పాదపద్మాల్ని సేవించి, తరించిన మనుషులే పూజ్యులు, కృతకృత్యులు, ధన్యులు. ఒక్క మాటలో చెప్పాలంటే 'గురువు' మనిషిని మనిషిగా మారుస్తాడు.

**తరువులు – గురువులు**

ప్రతి వ్యక్తికి జన్మనిచ్చేది వారి తల్లిదండ్రులే అయిన ప్రతి వ్యక్తిని ఒక శక్తిగా, మంచి తనానికి మారుపేరుగా తయారు చేసేది గురువులు మాత్రమే. ప్రతి వ్యక్తికీ కావలసిన వాటన్నింటినీ నేర్పుతూ, గురువు సామాన్యుడిలో కూడా విజ్ఞాన బీజాలు నాటి అతణ్ణి మహనీయుడిగా గణతికెక్కేట్లు తయారు చేస్తాడు.

తరువులు తమను ఆశ్రయించిన వారికి నిలువ నీడనిచ్చి, తియ్యని పండ్లనిచ్చి సత్కరిస్తాయి. ఒకటేమిటి? తమ యొక్క తనువును అర్పిస్తాయి. గురువులందించే విజ్ఞానాన్ని పొందకపోతే ప్రగతి ఉండదు. అట్లే వృక్షాలు అందించే ప్రాణవాయువు లేకపోతే మనిషికి మనుగడే లేదు.

ఈ ప్రపంచాన్ని మార్చే గొప్ప వ్యక్తి, దైవము లాంటి వారు గురువు అనే చెప్పవచ్చు.

అందుకే జ్ఞాన ప్రధాతయైన గురువుకు సమాజంలో, నిరంతరం పరోపకారానికి పాల్పడే వృక్షాలకు సృష్టిలో ప్రత్యేక స్థానం ఉంది.

గురువులు నేర్పే విద్యలు అభ్యసించిన వాడు ఈ లోకంలో కీర్తి, ప్రతిష్ఠ, జీవనాధారం సమకూర్చుకుంటాడు. అంతే కాకుండా గురువుల ఉపదేశాన్ని క్రమం తప్పక పాటిస్తూ ముక్తిని కూడా పొందగలడు.

తల్లిదండ్రులు తమ పిల్లల్లో దాగి వున్న ప్రతిభను గుర్తించలేరు. పిల్లల శక్తియుక్తులు తెలిసేది గురువులకే. అందుచేతనే పూర్వకాలంలో పిల్లల్ని గురుకులానికి పంపి, గురువు సన్నిధిలోనే ఉంచేవాళ్ళు. తమ పిల్లవాడు ఎంత శక్తికలవాడైనా, ఆ తల్లిదండ్రులకు అతడు బాలుడుగానే కన్పిస్తాడు.

**మొదటి గురువు :** మాతృదేవోభవ, ఆది గురువు అమ్మ అని చెప్పవచ్చు.

**రెండవ గురువు :** పితృదేవోభవ, అంటే తండ్రి

**మూడవ గురువు :** ఆచార్యదేవోభవ, అంటే అచార్యుడు

అజ్ఞానమనే చీకటిని పోగొట్టి, జ్ఞానమనే కాంతిని ప్రసాదించే వాళ్ళందరూ గురువులే, గురువులందరూ తమ శిష్యుడు గొప్పవాడు కావాలి అని మనస్ఫూర్తిగా, ఏ కల్మశం లేకుండా అనుకుంటారు.

విద్య ఆనందాత్మకం, దాన్ని ఆర్జించేవాడు, బోధించేవాడు సమాజానికి ప్రాణ వాయువులాంటివాడు. ఆ ప్రాణ వాయువు కలుషితం కాకూడదు. గురువులో దైవాన్ని దర్శించే భావన భారతీయం. అటువంటి గురుశిష్య పరంపర కొనసాగిన భారతీయం ఎన్నో విలువలను సృష్టించింది.

హంసతూలికా తల్పాలపై పెరిగే మహారాజైనా గురువుల ఆశ్రమానికి వెళ్ళి ఆయన పెట్టే ప్రసాదాన్ని భుజించి, అడవిలో చెట్టు కింద శయనించి విద్యనార్జించేవారు. వశిష్ఠాశ్రమానికి వెళ్ళి విద్యనార్జించిన రాముడు యోగవాశిష్ఠం కూడా విని విద్యాసమగ్రతను పొందిన తర్వాతే రాజ్యార్హుడైనాడు. కృష్ణుడంతటివాడు ముని వాటికలో సాందీపునివద్ద విద్యనార్జించి లోక పూజ్యుడైనాడు. అంటే సాక్షాత్తు దేవతలకు విద్యలేకనో, రాకనోకాదు. అయినా తక్కిన వారికి మార్గదర్శకంగా వారు గురుశుశ్రూష చేశారు.

**"గురువుని మించిన దైవం లేదు"**

❋ ❋ ❋ ❋

# విద్యార్థి యొక్క లక్షణాలు

**– జె. ప్రసన్న**

బి.బి.ఎ., ప్రథమ

విద్యార్థి అంటే విద్యను అర్థించువాడు, విద్య అంటే జ్ఞానం, అర్థించడం అంటే భగవంతున్ని ఎలా పూజిస్తామో, ఎలా ప్రార్థిస్తామో అలా గురువును, విద్యను కూడా గౌరవిస్తూ, పూజిస్తూ విద్యను పొందడం. ముఖ్యంగా విద్యార్థికి కొన్ని లక్షణాలు ఉండాలి.

✦ ముందుగా పవిత్రమైన లక్ష్యం, పవిత్రం అంటే ఏదో, స్నానం శరీరం శుభ్రత కాదు. మనం చేసే పని మనం కోరుకున్న లక్ష్యం కూడా పవిత్రమైనదై ఉండాలి. ఇంకా చెప్పాలంటే మన లక్ష్యం ఇతరులకు ఇబ్బందికరం కాకుండా వుండాలి. అటువంటి మంచి లక్ష్యాన్ని ఎంచుకోవాలి.

✦ మనం ఇంత ఇష్టపడి, ప్రేమించి, కోరుకున్న, సాధించాలనుకున్న ఆ లక్ష్యానికి ఎంత కష్టమైనా మానసికంగా కానీ, శారీరకంగా కానీ, ఆ కష్టాన్ని కూడా ఇష్టంగా మార్చుకోవాలి, ఎటువంటి కష్టాన్నైనా మనం ఇష్టంగా మార్చుకోవాలి. అటువంటి దృఢ నిశ్చయం ఉండాలి. ఒక విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని ఎప్పుడు కష్టంగా భావించకూడదు. కష్టం

అనిపించినప్పుడు అది లక్ష్యం కాదు, అంటే అలా నీవు నీ లక్ష్యాన్ని అంత గట్టిగా, అంత దృఢంగా నిశ్చయించుకోవాలి. ఎటువంటి కష్టాన్నైనా విద్యార్థి ఇష్టంగా ఎదుర్కోవాలి.

**'కృషితో నాస్తి దుర్భిక్షం'**

✦ మన జీవితం ఒక రాయిలాంటిది. మనల్ని మనమే ఒక శిల్పిలా మార్చుకోవాలి, మలచుకోవాలి. ఎవరు ద్వేషించినా, తిట్టినా, హీనపరచినా ఓర్చుకునే శక్తి విద్యార్థికి ఉండాలి, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి. నీకు ధైర్యం ఉండాలి, సాధిస్తానన్న నమ్మకం ఉండాలి. మనం పుట్టగానే అమ్మ మాటలు నేర్పిస్తుంది. కనుక మనకు మొదటి గురువు అమ్మే. విద్య నేర్పించేవారు గురువులు. మనకంటూ ఒక జీవితం, ఎందుకు పుట్టాం, మనం ఎందుకు బ్రతకాలి, అంటూ జీవితాన్ని పరిచయం చేసేవాడే గురువు. మన జీవితానికి, లక్ష్య సాధనకి ఒక దారిని చూపించేవాడే గురువు. మనం ఒక బాణం అయితే ఆ బాణాన్ని లక్ష్యం వైపు మళ్ళించేవాడే గురువు. అందుకే మనం గురువును గౌరవించాలి.

*గురు ర్బ్రహ్మ గురు ర్విష్ణుః ।*
*గురు ర్దేవో మహేశ్వరః ॥*
*గురు స్సాక్షాత్పరబ్రహ్మ ।*
*తస్మై శ్రీ గురవేనమః ॥*

✦ అందరు కలసి మతం, కులం ఎలాంటి బేధాలు లేకుండా ఎక్కడి నుంచో వచ్చి ఒక్కచోట కలిసే ఆలయమే విద్యాలయం. ఎంతో మంది స్నేహితులను, ఎలా బ్రతకాలో, నేర్పించే ఆలయమే విద్యాలయం. నీవు గుడికి వెళ్ళి కొబ్బరికాయ కొట్టక పోయినా వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ నీవు బడికి వెళ్ళి చదవకపోతే నీ జీవితాన్ని నష్టపోతావు. మనం గుడిని ఎంత గౌరవిస్తామో విద్యాలయాన్ని కూడా అంతే గౌరవించాలి.

✦ జీవితంలో ఎంజాయ్ చేయాలి. హ్యాపీగా ఉండాలి. ఒక విద్యార్థిగా మనం అల్లరి కూడా చేయాలి. అందరితో కలసిమెలసి ఉండాలి. మనకు వచ్చిన విద్యను ఇతరులకు బోధించాలి. మనకు రాని విషయాల్ని ఇతరుల నుంచి నేర్చుకోవాలి. విద్యార్థి జీవితంలో అల్లరి ఉండాలి కానీ జీవితం అల్లరిపాలు కాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. ఒక విద్యార్థిగా నీవు ఏదైనా చేయగలను అనుకోవడం ఆత్మ విశ్వాసంతో ఉండాలి. కానీ, అహంకారంతో ఉండకూడదు. ఇలా నీవు అనుకుంటే జీవితంలో అనుకున్నది సాధిస్తావు ఎంతో గొప్ప స్థాయిలో ఉంటావు. నలుగురు నిన్ను గౌరవించే స్థితిలో ఉంటావు. అప్పుడే కదా నీ జీవితానికి అర్థం పరమార్థం ఉండేది.

***'నేటి బాలలే రేపటి పౌరులు'***

✦ పవిత్రమైన లక్ష్యం, అందుకు తగ్గ కష్ట సహిష్ణుత, క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, ధైర్యం, పట్టుదల, గురుభక్తి మొదలగునవి విద్యార్థి లక్షణాలుగా ఉండాలి. అపుడే అతడు ప్రకాశిస్తాడు.

❀ ❀ ❀ ❀

# వివేకానందుని భావనలో విద్య

– డా॥ పి.పి.వి.డి. నాగత్రిశూలపాణి
ప్రిన్సిపాల్

ఈశ్వర ప్రేరిత మహావక్త, మిరమిట్లు గొలిపే ఉపన్యాసకుడు, హైందవ ఝంఝామారుతం అని వివేకానందుడు కీర్తి పొందడానికి కారణం ఆయనలోని విద్యా వైభవమే. 'విద్వాన్ సర్వత్ర పూజ్యతే' అన్న సంస్కృత సుభాషిత వాక్యానికి వివేకానందుడే ఉదాహరణ. ఆ మహనీయుడు తన ప్రసంగాల ద్వారా విద్యయొక్క మహత్వాన్ని, మనకు కావలసిన విద్యా విధానాన్ని వివరించాడు. నేడు ఒక పరిపూర్ణమైన వ్యక్తి తయారు కావాలంటే స్వామీజీ ఆశించిన విద్యావిధానం ఎంతో అవసరమనిపిస్తుంది.

స్వామీజీ అభిప్రాయంలో విషయ సేకరణమొక్కటే విద్య కాదు. మెదడులో ఎన్నో విషయాలను చొప్పించి వాటిని ఒంటపట్టించుకొనకుండా జీవితాంతం కలవర పడుతుండటం విద్వాంసుని లక్షణంకాదు. విషయ సేకరణే విద్య అయిన పక్షంలో గ్రంథాలయాలే మహాయోగులు, విజ్ఞాన సర్వస్వాలే ఋషులు అవుతారని స్వామీజీ అంటారు. అలాగే బలహీనతలను ప్రేరేపించేది, విసనొంపైన మాటలను ఏర్చికూర్చేది విద్యగాదని నరేంద్రుని అభిప్రాయం. నేటి విద్యా విధానం ధీరులను చేసేది కాదని ఆయన మాట.

ఏది అజ్ఞానాన్ని నాశనం చేస్తుందో అది విద్య. ప్రతివ్యక్తిలోని ఆత్మ అజ్ఞానపు పొరతో కప్పబడి ఉన్నది. సరైన ప్రబోధంతో ఈ పొర తొలగుతుంది. విద్య ఆ ప్రబోధాన్నివ్వాలి అని స్వామీజీ అంటారు. అంతేగాదు. సమాజంలోని రుగ్మతలను పోగొట్టి అన్ని రంగాలలోను సమాజాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించేదే విద్య అని వివేకానందుడు చెబుతాడు. మనలో ఉన్న సామర్థ్యం అభివృద్ధి చేసేది, మన పరిపూర్ణతకు ప్రదర్శనాయోగ్యత కలిగించేది, వివేకం విస్తరింపచేసి, మన కాళ్ళ మీద మనం నిలిచేట్లు చేసేది విద్య అని ఆయన పలికాడు.

ఇతరుల నుండి మనం నేర్చుకోవచ్చు. కానీ ఇతరులను అనుకరించవద్దు అని స్వామీజీ చెబుతారు. భూమిలో పాతిపెట్టిన విత్తనం భూమి, గాలి, నీరు మొదలగువాటిని ఉపయోగించుకొని తన స్వభావానికి అనుగుణంగా ప్రత్యేక వృక్షంగా మారుతుంది గాని భూమిగానో, నీరుగానో మారదు. అలాగే ఇతరుల నుండి విషయాన్ని మనం నేర్చుకొన్నా మన ప్రకృతికి అనుగుణంగా అభివృద్ధి చెందాలి గాని ఇతరుల్లా మారిపోరాదని వివేకానందుని మాట.

ఇచ్చిపుచ్చుకొనే సిద్ధాంతం కూడా విద్యా విధానంలో శ్రేయస్కరమే. పశ్చిమ దేశాల సాంకేతిక విజ్ఞానాన్ని మనం గ్రహించి, వారికి మన ఆధ్యాత్మిక విద్యను అందజేస్తే అన్ని ప్రాంతాలమధ్య సమతుల్యం ఏర్పడగలదని స్వామీజీ ఉపదేశించారు.

ప్రజలు స్వయంపోషకత్వాన్ని ఆర్థిక నైపుణ్యాన్ని సంపాదించుకొని కరువు కాటకాలబారిన పడకుండా రక్షించుకొంటూ జీవించగలవారగుటకు కావలసిన విజ్ఞానం అందించాలని ఆయన ఆశించారు. శాస్త్ర విజ్ఞానంతోపాటు వేదాలు, భగవద్గీత వంటి విషయాలకు కూడా ప్రాధాన్యం ఇస్తే సమాజంలో నైతిక విలువలు పెంపొందుతాయని, మనిషి మనసున్న వానిగా ఎదుగుతాడని స్వామీజీ పలికారు.

మహమ్మదు వద్దకు పర్వతం రాదుగనుక మహమ్మదే పర్వతం వద్దకు వెళ్ళినట్లు. సామాన్యమైన ప్రజలు ఎక్కడ ఉంటే అక్కడ విద్యావేత్తలు వెళ్ళి విద్యను బోధించాలని స్వామీజీ హితవు చెప్పారు. మతము, కళలు శాస్త్ర విజ్ఞానములతోపాటు ఆదర్శవంతమైన ప్రముఖ స్త్రీల జీవన చరిత్రలు కూడా స్త్రీ విద్యలో వుండాలని, స్త్రీలు నేర్వలేని విద్యయే లేదని వివేకానందుని అభిప్రాయం.

'విద్యలోని సారమంతా ఏకాగ్రతే' మానవ మేధాశక్తి అంతులేనిది. అది ఎంత ఏకాగ్రం అయితే అంత శక్తి ఒకే విషయం మీద కేంద్రీకరింపబడుతుంది. 'అస్ఖలిత బ్రహ్మచర్యం' అవలంబిస్తే విజ్ఞానమంతా స్వల్ప వ్యవధిలో మనం పొందగలం అని స్వామీజీ తెలిపారు.

విద్యను బోధించే గురువులు మండుచున్న అగ్ని కంటే పవిత్రులుగా ఉండాలని, స్వార్ధరహితులైన మహర్షులవలె ప్రవర్తించాలని, మనసు ద్వారా విద్య బోధించాలని స్వామీజీ అంటారు.

నేను మళ్ళీ విద్యను అధ్యయనం చేయవలసి వస్తే విషయాల జోలికి పోను. ఏకాగ్రతను సాధించే శక్తిని, విషయ పరిత్యాగశక్తిని పెంపొందించుకొంటాను. పరిణతి చెందిన మనస్సుతో విషయ గ్రహణం చేస్తాను అని వివేకానందుడు తన మాటగా మనకు సందేశమిచ్చాడు.

ధైర్య సాహసాలను, ఆత్మ విశ్వాసాన్ని, శ్రద్ధను కలుగజేసి బలహీనతలను ప్రారద్రోలే విద్యావిధానాన్ని స్వామీజీ ఆశించారు. కొండల్ని పిండి చేయగలిగే ఆత్మస్థైర్యాన్ని విద్య కలిగించాలని స్వామీజీ కోరారు. ఏ విద్య ద్వారా శీలం, సంపద, శక్తి పెంపొందుతాయో బుద్ధి వికసిస్తుందో, మన కాళ్ళ పై మనము నిలబడగలమో అట్టి విద్య మనకవసరమని స్వామీజీ తెలిపారు.

వివేకానందుడు నూతన దృక్పథంతో బోధించిన ఈ విద్యావిధానం విశ్వమానవాళికంతకూ శిరోధార్యం కావాలి.

* * * *

# అమ్మాయి అంటే అలుసా ?

**– వై. ప్రమీల**
విభాగాధిపతి, హిస్టరీ

***ఎపుడు పుట్టిందమ్మా ఈ మాట***
***ఎవరు పలికారమ్మా తమ నోట***
***ఆడాడ పిల్లంచు ఈ సడించే జాడ***
***తన తల్లిగా తనయగా తనతోడు నీడగా...***

అవునండి ఒక ఆడదాని జీవితంలో ఎన్నో పాత్రలు ముడిపడి వుంటాయి. తల్లిగా, తనయగా, అర్థాంగిగా, సోదరిగా, గృహిణిగా, కోడలిగా, ఉద్యోగినిగా ఇలా ఎన్నో పాత్రలు నిర్వహించే స్త్రీ పెళ్ళికాక మునుపు తల్లిదండ్రులవద్ద అన్నదమ్ముల, అక్కాచెల్లెళ్ళ మధ్య పెరుగుతూ విద్యాభ్యాసములో రాణిస్తూనే ఇంటిపనుల్లో, వంటపనుల్లో తల్లికి తన చేతనైన సహాయం అందిస్తూ, చీకూచింతలేని జీవితం కలిగి వుంటుంది. ఒక వయసొచ్చాక తనకంటూ ఒక గుర్తింపు రావాలని తన కాళ్ళమీద తను నిలబడగలిగే విధముగా ఒక ఉద్యోగం సాధించాలనే దృఢసంకల్పంతో భవిష్యత్తును గురించి ఎన్నో కలలు కంటుంది. అలాగే తనకు కాబోయే జీవిత భాగస్వామిని గురించి కూడా ఎంతో ఉన్నతంగా ఊహించుకుంటుంది. పెళ్ళి అనే రెండక్షరాల మాట స్త్రీ జీవితాన్ని పూర్తిగా మార్చివేస్తుంది. ఎందుకంటే పెళ్ళి అనే ఒక తంతువల్ల ఒక స్త్రీ ఒక పురుషుని మధ్యనేగాక ఇరువురి కుటుంబాల మధ్య గొప్ప బంధమేర్పడుతుంది. పెళ్ళైన స్త్రీ జీవితం రెండు విధాలుగా వుంటుంది. ఒకటి ఆనందకరమైన విడదీయరాని కుటుంబ వ్యవస్థ బంధము కాగా రెండోది నరకప్రాయమైన జీవితము. స్త్రీ జీవితంలో

పెళ్ళి ముగిసిన తర్వాత కొత్త కోణంలో తన జీవితాన్ని ప్రారంభించాల్సి వుంటుంది. అప్పటి వరకూ తన వాళ్ళ మధ్య పెరిగిన వాతావరణం, ఆచార వ్యవహారాలు వేరు, అత్తగారింట్లో అడుగుపెట్టిన తర్వాత అక్కడ వుండే పద్ధతులు వేరు. తనవారినందరినీ వదులుకొని అత్తవారింట్లో అడుగుపెట్టిన ఆ అమ్మాయిని సరిగా అర్థం చేసుకొని ఆమెకు వారి పద్ధతులు, అలవాట్లను గురించి ఆ ఇంటి అత్తగారు కోడలికి సౌమ్యముగా తెలియచెప్పి తన కూతురిలా భావిస్తే ఆ అమ్మాయి కూడా తొందరగానే ఆ ఇంటి వాతావరణానికి అలవాటు పడుతుంది. కోడలు ఇంటికి వచ్చీరాగానే పనిమనిషి అవసరముండదనే ఉద్దేశ్యంతో పనిమనిషిగా ఆ అమ్మాయిని భావించి సూటిపోటు మాటలతో పొడుచుకు తింటూవుంటే ఆ అమ్మాయి జీవితం నరకప్రాయమౌతుంది. అత్త ఆడపడుచుల ఆరళ్ళేగాక కట్టుకున్న భర్త పరస్త్రీ వ్యామోహంలో వుంటూ భార్యను నిర్లక్ష్యం చేస్తే తన గోడును ఎవరికి వినిపిస్తుంది?. ఎన్నో కష్టాలకోర్చి వియ్యంకులవద్ద నుండి మాటరాకూడదని ఆమె తల్లిదండ్రులు అప్పోసప్పో చేసి పెళ్ళి చేసి తమ కూతురు అత్తగారింట్లో సుఖంగా మహారాణిలా బ్రతుకుతుందని ఆ తల్లిదండ్రులు ఆశిస్తారు. ఇక్కడ ఆ అమ్మాయి పడుతున్న కష్టాలు, కార్చుతున్న కన్నీళ్ళు గురించి తల్లిదండ్రులకు చెబితే వారి గుండె ఆగిపోతుందని వారు పడే ఆవేదన గురించి తెలుసు కాబట్టి పెళ్ళైన ప్రతి అమ్మాయి ఆడపిల్లేగాని ఈడ పిల్లకాదు అన్న ఆలోచన ప్రతి ఒక్కరిలోనూ నరనరాన జీర్ణించుకొన్నది కాబట్టి తన అత్తగారింట్లో తనకు సరైన ఆదరణ లభించని అమ్మాయి తన కష్టాలు కన్నీళ్ళను పంటిబిగువున, గుండెలోతుల్లో దాచుకొని పైకి మాత్రం తన సంసార జీవితం ఎంతో సాఫీగా సాగుతున్నట్లుగా తనచుట్టూ ఉన్న వారిని భ్రమింపజేస్తుంది. నాకు తెలిసి ఒక అమ్మాయి భర్త పరస్త్రీ వ్యామోహములోపడి తన భార్య పురుడు కోసము పుట్టింటికెళితే ఇతనేమో మరో అమ్మాయిని వివాహం చేసుకొని బెంగళూరు చేరాడు. ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఆమె పసిపాపతో అత్తగారింటికి చేరగా ఇంట్లో అత్తా మామలు, ఆడపడుచులు ఆ అమ్మాయి భర్త వేరే వివాహం చేసుకున్నాడన్న విషయాన్ని దాచిపెట్టారు. పాలు అమ్మే ఆవిడ వచ్చి నీ భర్త మరో వివాహం చేసుకున్నాడట కదా! అని అడిగితేగాని ఆ అమ్మాయికి అసలు విషయం అర్థం కాలేదు. అత్తగారిని నిలదీసి అడిగితే వాడు మగాడే ఎంత మందినైనా చేసుకుంటాడు. ఇష్టముంటే పనిమనిషిగా పడివుండు లేదంటే నీకు దిక్కున్న చోటచెప్పుకోపో అని అత్తగారు ఈసడించుకున్నారు. ఆ అమ్మాయి పుట్టెడు దుఃఖంతో పుట్టింటికి చేరితే కన్నవాళ్ళకంటే ఇరుగుపొరుగు వున్నవారు పెళ్ళైన ఆడదానికి అత్తగారిల్లేగతి, భర్తను వదిలేసి వచ్చిన ఆడదంటే సమాజం చిన్నచూపు చూస్తుంది. లేదంటే నీ భర్త నీకు శాశ్వతంగా దూరమవుతాడు, చచ్చినా బ్రతికినా వాడితోనే నీ జీవితం అని ఆమెను త్రిప్పి పంపించారు. అత్తగారింట అత్త ఆడపడుచులు కడుపునిండా అన్నం పెట్టేవారు కాదు. పసిపాప తల్లి అని కనికరముండేది కాదు. ఒక రోజున ఆ అమ్మాయి భర్త రానేవచ్చాడు. నీవు చేస్తున్నదేమిటని ఆ అమ్మాయి అతగాడిని నిలదీస్తే "అసలు ఈ పాప నా బిడ్డకాదు, నీవు ఏ తప్పు చేశావో అని ఆ పసిపాపను మిద్దెపైనుండి క్రిందికి పడవేయబోయాడు. నవమాసాలు మోసి కనిన ఆ తల్లి ప్రాణం తల్లడిల్లిపోయి, భర్త చేతుల్లో నుండి పసిపాపను లాక్కుని వాడిని ప్రక్కకు త్రోసివేసింది. తప్పు చేసినవాడు భర్త. ఏ పాపము చేయని ఆ స్త్రీ ఎన్నాళ్ళని కష్టాలు కన్నీళ్ళు దిగమ్రింగుకోవాలి. ఇటువంటి ఆడపడుచులు ఎంత మంది దయనీయ పరిస్థితులలో అత్తింటి ఆరళ్ళకు సమిధలైపోతున్నారు. "తల్లి గర్భములో పెరుగుతున్న ఆడ శిశువు తల్లిని అడుగుతుందట. అమ్మా అమ్మా అని ఆ పసికూన తల్లిని పిలిస్తే, ఏంటమ్మా ! అని ఆ తల్లి పసిగుడ్డును అడిగితే ఆ బిడ్డ తల్లితో అంటుందట అమ్మా నిన్ను చూడాలని వుంది. నీ పాలు త్రాగుతూ నీ ఒడిలో పడుకొని నిన్నే చూస్తూ హాయిగా నిద్రపోవాలని వుందమ్మా, తల్లి గర్భములో వుండగానే ఆడబిడ్డ అని తెలిస్తే బయటి ప్రపంచంలోకి రాకముందే ఆ పసిపాపను చిదిమివేస్తున్నారట కదా. అమ్మా నీవు కూడా నన్ను బ్రతుకనివ్వవా చెప్పమ్మా నాకు చాలా

భయంగా వుందమ్మా, నిన్ను చూడాలని వుందమ్మా" అని ఆ పసిపాప తల్లి గర్భములో నుంచి తన ఆవేదనను భయాన్ని తెలుపగా, ఆ తల్లి "అమ్మా నీవు నా బంగారు కొండవి, నా కంటి వెలుగు, నా ఇంటి దీపం, తల్లీ! నాకు కూడా నిన్ను ఎప్పుడెప్పుడు చూద్దామా అనిపిస్తోంది. నీ కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నాను తల్లీ" అని ఆ తల్లి తన ఆశలను, ఆలోచనలను తన గర్భములోని బిడ్డతో పంచుకోగా ఒక్కసారిగా ఆ బిడ్డ వుక్కిరి బిక్కిరై పట్టలేనంత ఆనందముతో తల్లి గర్భములో గిరికీలు కొడుతూ గెంతులు వేస్తుందట. తల్లిగా అనుభవమున్న ప్రతి స్త్రీకి తెలుసు తన గర్భములోని బిడ్డ పొందే ఆనందం గురించి. 'మాతృత్వంలోనే వుంది ఆడజన్మ సార్థకం, అమ్మా అనిపించుకొనుటే స్త్రీజాతికి మూలము' అన్నారు. ప్రస్తుత కాల పరిస్థితులలో గర్భములో వుండగానే ఆడశిశువు "నన్ను చంపొద్దు తల్లీ, నా శరీరాన్ని చిదిమి వేయనీకు" అని ప్రాధేయపడి రోదించాల్సిన పరిస్థితులలో వున్నది.

భారత దేశంలో స్త్రీ జాతికి ఎంతో గౌరవం లభిస్తుందన్నది ఒకప్పటి మాట. నేడు స్త్రీ స్థానాన్ని దిగజార్చుతున్నారు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో గర్భస్థ ఆడ శిశువులను బాహ్య ప్రపంచానికి రాకముందే చిదిమివేసిన ఉదంతాలు ఉన్నాయి. నేడు ఆయా రాష్ట్రాల్లోవున్న అబ్బాయిలకు పెళ్ళిళ్ళు కావడమే కష్టమైపోయింది. పొరుగు రాష్ట్రాల నుండి అమ్మాయిలను వెతికి మరీ కోడలుగా తెచ్చుకోవలసిన దుర్భర పరిస్థితులున్నాయి. కొడుకు అంటే వారసుడు, తమ పేరు నిలబెడతాడు, ఏవేవో ఆశలు... అందుకే కొడుకు పుట్టాడు అనగానే మిఠాయిలు పంచుకుంటారు, విందులు ఏర్పాటు చేసుకుంటారు. కూతురు పుట్టిందనగానే ఎవరో చనిపోయారన్నంత భారంగా ఏడుస్తారు.

అవునండి, పుట్టింది పాపైన బాబైనా సమానదృష్టితో నైతిక విలువలను గురించి తెలియజేస్తూ ఆడ మగ భేదము లేకుండా పెంచినట్లైతే వారు ఎంతో ఉన్నతులుగా ఎదుగుతారు. ఇంకొకరు వారిని గుర్తించి వారిలా మారే అవకాశముంది. తల్లి తండ్రి సమాన దృష్టితో తమ పిల్లలను పెంచినట్లైతే ఆ కుటుంబముతో పాటు ఆ సమాజం, ఆదేశం ఎంతో ప్రగతిని సాధిస్తుందన్నది నా అభిప్రాయము. "బేటీ బచావో, బేటీ పఢావో" అన్న మన ప్రధానమంత్రిగారి సూచనను అందరూ గ్రహించి పాటించినట్లైతే ఆడజన్మ అంతం కాకుండా నేటి సమాజంలో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలు కూడా సమాన నిష్పత్తిలో రాణించగలరు. ఆరోగ్యకరమైన వాతావరణములో బాధ్యతగా పెంచబడిన ఏ అమ్మాయి అయినా సరే, అంతరిక్షంలో ప్రయాణించగలదు. విమానాలను నడుపగలదు. రాజ్యాలను ఏలగలదు. అబ్బాయి కంటే అన్నింటా సమర్థవంతముగా రాణించగలదు.

ఆడబిడ్డను చదివించాలంటే లక్షలు ఖర్చు అవుతాయి, కట్నకానుకల క్రింద లక్షలు పెట్టాలి. అందుకే చదువేమీ వద్దు, ఇంటిపని నేర్చుకో పెళ్ళి చేసి పంపుతామనే తల్లిదండ్రులకు మన దేశంలో కొరత లేదు. ఇప్పటికైనా ఆడబిడ్డంటే 'ఈడ బిడ్డకాదు ఆడ బిడ్డే' అనే అపోహను మాని ఆడబిడ్డను బాధ్యతగా పెంచినట్లైతే సానియా మీర్జా, సైనా, సింధూ, కరణం మల్లీశ్వరి, పి.టి. ఉషా, కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ వలె ఆయా రంగాల్లో రాణించడమేగాక భారతఖ్యాతిని అంతర్జాతీయంగా ఇనుమడింపజేసి ఖండాంతరాలలో భారత జాతీయ పతాకమును గగన వీధులలో రెపరెపలాడించగలరని ఆశిద్దాం.

***"ఆడకూతురా నీకు అడుగడుగునా వందనము"***



# భారత మిస్సైల్

– డా॥ ఎన్. రసూల్
తెలుగు శాఖాధ్యక్షులు

కలాంజీ
నీకు సలాం సలాం
ఈ విశాల విశ్వం పట్టనంత
విశ్వనరుడవునీవు
భరతమాత ముద్దు బిడ్డవు
చాలీచాలని ఇరుకైన సీమలో పెరిగిన
విశాలమైన హృదయం కలవాడవు నీవు
భరతమాత ఆకలిని పారద్రోలిన
అక్షయామృత భాండం నీవు
తెల్లటిజులపాల మధ్య వికసించిన
నల్లకలువ మోము నీది
ప్రశాంత వదనంతో విప్పారిన ప్రసన్న వదనం నీది
పాలనురుగుల్లా స్వచ్ఛమైన మనస్సు నీది
రామేశ్వరం నుండి రైసినాహిల్స్‌కు చేరిన
అపర భగీరథుడు నీవు
స్వప్నసాకారమే జీవితమని
పరమసత్యాన్ని బోధించిన బోధిసత్వతపస్వినీవు
నువ్వు సూర్యుడిలా వెలగాలంటే ముందు
సూర్యునిలా మండాలంటావు
'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' బిల్లుకు ఆమోదం తెలుపక
రాజకీయ వర్గాలను విస్మయమునకు గురిచేసి
రబ్బరుస్టాంపు కాదన్న రాష్ట్రపతి నీవు
అందుకే...
వ్యక్తిత్వ వికాస వినీలాకాశంలో
విరిసిన ఇంద్ర ధనస్సు నీవు
అణు ప్రయోగం విశ్వశాంతి చేయాలన్న
తెల్లటి శాంతి కపోతం నీవు
విశ్వమానవులను సమ్మోహనపరచిన
భరతమాత పంచిన సమ్మోహనాస్త్రం నీవు
అనంత రైతుల ఆర్తనాదాలు చూచి గుండెలవిసిన
హలధారివై క్షీరధారలు చిందింపచేసిన కామధేనువు నీవు
సుఖోయ్ ఫైటర్ జెట్లో సుఖంగా ప్రయాణించిన
సుఖవంతుడవీవు
నియంత్రణ రేఖ
ఆకాశాన్ని తాకిన హిమశైల శిఖరాలు
సియాచిన్లను పాదాల సందర్శినీవు
జాలాంతర్గామిలో జలప్రవేశం తొలుత చేసిన
పాదాలు నీవి
తొంభైదశాబ్దాల కాలంలో జాతీయ సైన్స్ కాంగ్రెస్సులో
ప్రసంగించిన తొలిపౌరుడా
పరరాజ ధూర్తుల సింహస్వప్నం నీవు
భరతమాత సంధించిన పాశుపతాస్త్రం నీవు
నలభై డాక్టరు పట్టాలు పుచ్చుకున్న అపర గురువు నీవు
పాఠాలు చెబుతూ పరమపదించిన వింగ్స్ ఆఫ్ ఫైర్ నీవు
షిల్లాంగ్‌లో లాంచింగైన మిస్సైల్‌నీవు
భువి నుండి దివికేగిన బ్రహ్మాస్త్ర క్షిపణినీవు
పద్మభూషణా
పద్మవిభూషణా
భారతరత్నా
కలాంజీ
నీకు గులామై చేస్తున్నాం
సలాం సలాం....

## స్నేహమేరా జీవితం

ప॥ స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల
స్నేహమేరా బ్రతుకుబాటలో నీడనిచ్చే మల్లెరా
అన్నదమ్ముల ప్రేమకన్నా స్నేహమేరా గొప్పది
పేదవాని స్నేహమేరా పెరుగుబువ్వా చందనం
॥స్నేహమేరా॥

చ॥ వేటగాని వలలో చిక్కిన పావురాల్ని రక్షించింది స్నేహమేరా
భారతంలో సుయోధనుడు స్నేహంకోసం రాజ్యమే ఇచ్చెకదరా
స్నేహం కోసం కర్ణుడు తన ప్రాణమే ఇచ్చె కదరా
యోగ క్షేమాలు తెలుసుకొనే రాయబారం స్నేహమేరా
॥స్నేహమేరా॥

చ॥ భాగవతంలో శ్రీకృష్ణ, కుచేలుల స్నేహమే చూడరా
